# Necessity of Teacher Guide in Personality Development





Swami Santhananda giving the message to the students



The Principal & The Management giving the guru satkaaram





Audience at the program

# కృతజ్ఞత లేని జన్మకు సార్థకత లేదు

## స్వామి శాంతానందతీర్థ



**వన్‌టౌన్:** మానవజన్మ కృతజ్ఞతాపూర్వంగా ముందుకు సాగిం చినప్పుడే సార్థకత లభిస్తుందని కర్నాటకకు తపోవన్ ఆశ్రమ పీఠాధిపతి స్వామి శాంతానందతీర్థ అన్నారు. కేబీఎన్ కళాశాల ఆంధ్రా భాషా విభాగం ఆధ్వర్యంలో 'వ్యక్తిత్వ వికాసంలో గురువు ఆవశ్యకత' అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు. ఏ మతమైనా, ఏ కులమైనా గురువు అనుగ్రహం లేనిదే వ్యక్తి త్వం వికసించదని ఆయన అన్నారు. జన్మను ప్రసాదించిన తల్లి దండ్రులు, భూమిపైకి పంపించిన భగవంతుడిని, మార్గదర్శకం చేసే గురువుల పట్ల నిరంతరం కృతజ్ఞతాభావంతో ఉండాలని సూచించారు. విద్య కోసం కాకుండా ఆత్మజ్ఞానం కోసం కృషి చేయాలని తెలిపారు. కళాశాల పాలక వర్గ అధ్యక్షుడు ఉప్పల సాంబశివ రావు మాట్లాడుతూ ఏ మతమైనా ఆధ్యాత్మిక చింతన అవసరమన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీ.కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.భాగ్యకుమార్ తదితరులు ప్రసంగించారు. విభాగాధిపతి డాక్టర్ జేవీ చలపతిరావు స్వాగతం పలికారు. అధ్యాపకుడు రుద్రపాక జితేంద్రకుమార్ వందన సమర్పణ చేశారు.

# గురువు పాత్ర అపూర్వం



ప్రసంగిస్తున్న శాంతానందతీర్థ స్వామీజీ

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** వ్యక్తి వికా సానికి గురువు అపూర్వమైన పాత్ర పోషిస్తారని కర్నాటక తపోవన్ ఆశ్రమ పీఠాధిపతి స్వామి శాంతానందతీర్థ అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాల ఆంధ్రా భాషా విభాగం ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసంలో గురువు ఆవస్యకత అనే అంశంపై శనివారం సాయంత్రం సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ఏమత మైనా, కులమైనా గురువు అనుగ్రహం లేనిదే వ్యక్తిత్వం వికసించదన్నారు. జన్మను ప్రసాదించిన తల్లిదండ్రులు భూమిపైకి పంపించిన భగవంతుడిని మార్గదర్శకం చేసే గురువుల పట్ల నిరంతరం కృతజ్ఞతా భావంతో ఉండా లన్నారు. కేవలం విద్య కోసమే కాకుండా ఆత్మజ్ఞానం కోసం కృషి చేయాలన్నారు. కళాశాల అధ్యక్ష కార్యదర్శులు సాంబశివరావు, రజిత్‌కు మార్, ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, టి భాగ్యకుమార్, అధ్యాపకులు చలపతి రావు, జితేంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సృష్టిలో గురువు స్థానం విశిష్టమైనది

## స్వామి శాంతానందతీర్థ



ప్రసంగిస్తున్న స్వామి శాంతానందతీర్థ

**వన్‌టౌన్, అక్టోబర్ 31 (కెఎన్ఎన్ ) :** ఆచార్య దేవోభవ అన్నట్లు దైవత్వమును ఆపాదించుకుని ఉత్తమోత్తమ విద్యార్థులను తయారు చేస్తున్న గురువు స్థానం సృష్టిలో ఎంతో విశిష్టమైనదని కర్నాటక తోపవన్ ఆశ్రమం పీఠాధిపతి స్వామి శాంతానంద తీర్థ అన్నారు. పాతబస్తీలోని కెబియన్ కళాశాలలో ఆంధ్రభాషా విభాగం ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసంలో గురువు ఆవశ్యకత అనే అంశంపై శనివారం సాయంత్రం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాంతా నందతీర్థ మాట్లాడుతూ మానవ వికాసంలో గురువు అపూర్వమైన పాత్ర పోషిస్తారని చెప్పారు. ఏ కులమైనా, ఏమతమైనా గురువు అనుగ్రహం లేనిదే వ్యక్తిత్వం వికసించదన్నారు. భగవంతుడు, తలిదండ్రులని మార్గదర్శకం చేసే గురువుల పట్ల ప్రతి ఒక్కరూ కృతజ్ఞతా భావంతో మెలగాలన్నారు. అప్పుడే జన్మ సార్థకత అవుతుందన్నారు. కృతజ్ఞత లేని జన్మ మానసికంగా కలతలకు గురవుతూనే ఉంటుందని అన్నారు.

కళాశాల కమిటీ అధ్యక్షులు ఉప్పల సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా భావంను కల్గి ఉండాలని అప్పుడే చేసే పనిలో విజయం తప్పక లభిస్తుందన్నారు. చిన్నతనం నుంచే విద్యార్థులు ఆద్యాత్మిక చింతనను పెంపొందించుకోవాలన్నారు. క ళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కృష్ణమూర్తి, వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ సామాజిక అంశాలు, వ్యక్తిత్వాన్ని, మానవ జన్మను వికసింపజేసే అంశాలపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. కేవలం విద్యకే పెద్దపీట వేయకుండా తమ కాలేజీలో సామాజిక స్పృహ కల్గించే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈకార్యక్రమంలో జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ టి. భాగ్యకుమార్ కూడా ప్రసంగించారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ జేవీ. చలపతిరావు ఆహూ తులకు స్వాగతం పలుకగా అధ్యాపకులు రుద్రపాక జీతేంద్రకమార్ వందన సమర్పణ చేసారు.

ఆంధ్రజ్యోతి సిటీజోన్
4
విజయవాడ । ఆదివారం 1 నవంబరు 2015
। విద్యాధరపురం । చిట్టినగర్ । వన్‌టౌన్ । అజిత్‌సింగ్ నగర్ । సత్యనారాయణపురం

ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ ఆ
నగరంలో ఉంటారు. ఉ
నియోజకవర్గ పరిధిలో
జన్లలో పర్యటిస్తారు. స
కార్యాలయంలో ప్రజల
అందుబాటులో ఉంటా



సదస్సులో ప్రసంగిస్తున్న కర్నాటక తపోవన్ ఆశ్రమం పీఠాధిపతి శాంతానందతీర్థ, పాల్గొన్న అధ్యాపకులు, ఉపాధ్యాయులు

# గురువు పాత్ర అపూర్వం

- కర్నాటక తపోవన్ ఆశ్రమ పీఠాధిపతి శాంతానందతీర్థ

**చిట్టినగర్ :** మానవ వికాసంలో గురువు అపూర్వమైన పాత్ర పోషిస్తారని కర్నాటక తపోవన్ ఆశ్రమం పీఠాధిపతి శాంతానంద తీర్థ అన్నారు. కేబీఎన్ కళాశాల ఆంధ్ర బాషా విభాగం ఆధ్వర్యంలో శనివారం సెమినార్ హాలులో 'వ్యక్తిత్వ వికాసంలో గురువు అవశ్య కత' అంశంపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఏమతమైనా, కులమైనా గురువు అనుగ్రహం లేనిదే వికసించదన్నారు. జన్మ ప్రసాదించిన తల్లిదండ్రులు, భూమిపైకి పంపించిన భగవంతుడిని, మార్గదర్శకం చేసే గురువు పట్ల కృతజ్ఞతాభావంతో ఉండాలన్నా రు. కార్యక్రమంలో కళాశాల పాలకవర్గం అధ్య క్షుడు సాంబశివరావు, ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.